రేపు మినీ జాబ్ మేళా

కలెక్టరేట్, ఫిబ్రవరి 22: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం సిరిసిల్లలోని శ్రీరామ్ ఫైనాన్స్, ఇన్సూరెన్స్ కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 24న సిరిసిల్లలో మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి నీల రాఘవేందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసి 35ఏండ్ల లోపు వయసు ఉన్న అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుంచి రూ.16వేల వరకు వేతనం ఉంటుందని చెప్పారు. అర్హత, ఆసక్తి ఉన్న యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఎఫ్-16 మొదటి అంతస్తులో శనివారం ఉదయం 11గంటలకు చేపట్టే మినీ జాబ్‌మేళాకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాల కోసం నంబర్లలో (99121-78932, 99633-57250, 99853-46768) సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర బృందం పర్యటన

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 22: కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా నేరెళ్ల లోని పీహెచ్‌సీ కేంద్రాన్ని గురువారం రాష్ట్ర బృందం సభ్యులు సందర్శించారు. వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, చికిత్స, నిర్మూలనపై సిబ్బందికి అవగాహన కల్పించారు. వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని వారు సూచించారు. ఇక్కడ డిప్యూటీ పీఎంవో వెంకటేశ్వరాచారి, అరుణ, సుధకర్, వైద్యాధికారి రేఖ, సిబ్బంది ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ కునవేని నర్సయ్య, S/o పోషయ్య, R/o. అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన భాళీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబరు 215, దీని యొక్క విస్తీర్ణం 250 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 568/2, అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-02-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

NAME CHANGE
★Sahanaz Fathima, D/o. Gous Moinoddin H.No. 6-4-111/1 Vidyanagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name & Father Name was changed as Mohammad Shahenaz D/o Mohammad Ghouse Mohiuddin.
NTK-317472

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఇల్లంతకుంట: జాతర ఉత్సవాల్లో పాలొన్న అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, తుల ఉమ

ముస్తాబాద్: నెత్తిన బోనాలతో ఊరేగింపుగా గద్దెల వద్దకు వెళ్తున్న భక్తులు

కొలువుదీరిన వనదేవతలు

- ఎత్తు బంగారం సమర్పించి.. మొక్కులు చెల్లించుకున్న భక్తులు

ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/ముస్తాబాద్/వీర్నపల్లి/సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 22: సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలు జిల్లాలో వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెలపై అమ్మవార్లు కొలువుదీరగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లో మల్లేశడి గుట్ట వద్ద నుంచి వనదేవతలను డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గద్దెల వద్దకు తీసుకురాగా, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన జాతర ఉత్సవాలకు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ముస్తాబాద్‌లో సమ్మక్క-సారలమ్మ వేడుకలు బోనాలతో ప్రారంభమయ్యాయి. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వనదేవతల గద్దెల వరకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. వీర్నపల్లి మండలం శాంతినగర్, బాబాయి చెరువుతండాలో డప్పుచప్పుళ్లు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, శివసత్తుల పూనకాల మధ్య సమ్మక్క గద్దెపై కొలువుదీరారు. గోవిందరాజు, జంపన్న, పడిగిద్దరాజులను ఇదివరకే ప్రతిష్ఠించారు. గద్దెలపై కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరారు. తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్, మండెపల్లిలో సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండెపల్లిలో తొలిసారిగా జరుగుతున్న జాతరకు భక్తులకు అధిక సంఖ్యలో తరలివచ్చి, మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, కేకే మహేందర్‌రెడ్డి, తదితరులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

వీర్నపల్లి: శాంతినగర్‌లో సమ్మక్కను గద్దె వద్దకు తీసుకువస్తున్న పూజారులు

సిరిసిల్ల రూరల్: ఓబులాపూర్‌లో అమ్మవార్లను దర్శించుకుంటున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, నాయకులు

సిరిసిల్ల రూరల్: ఓబులాపూర్‌లో అమ్మవార్లకు బంగారం సమర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌లో కొలువుదీరిన అమ్మవార్లు

సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్, ఆర్డీవో మధుసూదన్, నేతలు

వేములవాడ, ఫిబ్రవరి 22: సంతు సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. పట్టణంలో సంతుసేవాలాల్ జయంతి వేడుకలు గురువారం నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం సంతు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. సేవాలాల్ ఆశయాలను గిరిజనులు కొనసాగించాలన్నారు. ఇక్కడ ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్లు మహేశ్‌కుమార్, సూజాత, విజయప్రకాశ్‌రావు, రవి, ఆనంద్, యాదగిరి, సేవాలాల్ జయంతి వేడుకల డివిజన్ అధ్యక్షులు గుగులోత్ ఈర్యనాయక్, ప్రధాన కార్యదర్శి లకావత్ సోమ్లానాయక్, ఎంపీడీవోలు శ్రీనివాస్, మల్లోత్రా, కౌన్సిలర్లు బింగి మహేశ్, ఇప్పపూల అజయ్, నాయకులు ఉన్నారు. అలాగే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో రూపొందిచిన రాష్ట్ర సంఘం డైరీని ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21: నారాయణపూర్‌లోని హనుమాన్ ఆలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీపీ పిల్లి రేణుక, నాయకులు కేకే మహేందర్‌రెడ్డి, నిమ్మ లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

- అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

కలెక్టరేట్, ఫిబ్రవరి 22: గునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిసారించామని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి పేర్కొన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని, బల్దియాల పరిధిలో తాగునీరు సమస్య లేదని ఆమె స్పష్టం చేశారు. అంతకు ముందు వేసవిలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులపై హైదరాబాద్ సీడీఎంఎ నుంచి డైరెక్టర్ దివ్యదేవరాజన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్షించారు. మున్సిపాలిటీల పరిధిలో ఎక్కడా తాగునీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బల్దియాల పరిధిలో చివరి గృహాలు, పైపులైన్ లేని, గుడారాలు వేసుకొని ఉండేవారికి కూడా నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ నియంత్రణ మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిద్ధంగా పెట్టుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలన్నారు. మొక్కలకు నీళ్లు పోసి కాపాడాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకునేలా అగ్ని మాపకశాఖ అధికారులతో అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

5కే రన్‌ను సక్సెస్ చేయాలి

రుద్రంగి, ఫిబ్రవరి 22: మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మార్చి 3న నిర్వహించే 5కే రన్‌ను విజయవంతం చేయాలని ఎస్ఐ అశోక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. 5కే రన్‌లో గెలుపొందిన 13మందికి సైకిల్ బహుమతిగా ఇస్తామని, ఇందులో పాల్గొనే వారు పోలీస్ స్టేషన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

- డీపీవో వీరబుచ్చయ్య

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21: అధికారులు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని డీపీవో అధికారి వీరబుచ్చయ్య సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. 18రకాల కులవృత్తుల వారి అందించే విశ్వకర్మ యూనిట్ల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పారిశుధ్య పనుల్లో రాజీలేకుండా చర్యలుండాలని సూచించారు. పన్నుల వసూళ్లు వందశాతం జరగాలని అధికారులకు తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి విశ్వకర్మ అర్జీదారుల వివరాలను తెలుసుకున్నారు. ఇక్కడ ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో వజీర్ అహ్మద్, కార్యదర్శి దేవరాజు, తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకకు హాజరు

గంభీరావుపేట, ఫిబ్రవరి 22: గజసింగవరంలో ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ సుతారి సంపూర్ణ-బాలరాజు దంపతుల కూతురు వివాహానికి జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేడుకల్లో సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, దడిగెల శ్రావణ్, ద్యానబోయిన రాజేందర్, మోతె రాజిరెడ్డి, గంధ్యాడపు రాజు, అంజిరెడ్డి, దోమకొండ ఎల్లం, రామాంజగౌడ్, బాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్. తదితరులు ఉన్నారు.

'పది' విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

చందుర్తి, ఫిబ్రవరి 22: మల్యాలలోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు మండల కో ఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్ గురువారం పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ఎంపీపీ అబ్రహం, సట్టి ప్రసాద్, సుబ్రహ్మణ్యం, హెచ్ఎం శరత్‌చంద్ర, టీచర్లు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 22: రోగులకు సేవాభావంతో మెరుగైన వైద్య సేవలందించాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన సురభి దవాఖానను గురువారం ఆయన ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణంలో న్యూరో వైద్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు. ఇక్కడ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, డాక్టర్ అమరేందర్‌రెడ్డి, దవాఖాన నిర్వాహకుడు రాజు, తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు సాయం

గంభీరావుపేట, ఫిబ్రవరి 22: ముస్తఫానగర్‌లో పారిశుధ్య కార్మికుడు గాదం నర్సయ్య గురువారం మృతి చెందాడు. ఈ క్రమంలో నర్సయ్య అంత్యక్రియల కోసం పంచాయతీ కార్యదర్శి రాజు బాధిత కుటుంబానికి రూ.10వేలు అందించారు. ఇక్కడ మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి నర్సింహులు, నేతలు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే

ముస్తాబాద్, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫేర్‌వెల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఎల్లమ్మ వాగులోకి నీటిని వదలాలి

ముస్తాబాద్, ఫిబ్రవరి 22: ముస్తాబాద్ చెద్ద చెరువు నుంచి పోతుగల్, గన్నెవారిపల్లె శివారు నుంచి ఎల్లమ్మ వాగులోకి నీటిని వదలాలని ఆయా గ్రామాల రైతులు గురువారం తహసీల్దార్ సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇరిగేషన్ డీఈతో మాట్లాడి నీరందించేలా చూస్తామని తహసీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మల్లేశం, హన్మంత్, రఘు, బాల్‌నర్సయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య, లక్ష్మయ్య, అంజయ్య, రైతులు, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల డీఎస్పీగా భీమ్‌శర్మ

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఎస్పీ భీమ్‌శర్మ

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 22: సిరిసిల్ల డీఎస్పీగా భీమ్‌శర్మ గురువారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1995లో ఎస్ఐగా ఉద్యోగం సాధించి తొలి పోస్టింగ్ అడవి ముత్తారంలో నిర్వర్తించిన ఆయన, అనంతరం వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. గతంలో భూపాల్‌పల్లిలో డీఎస్పీగా విధులు నిర్వర్తించిన అనంతరం సిరిసిల్లకు బదిలీకాగా, కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ పని చేస్తున్న ఉదయ్‌రెడ్డి హైదరాబాద్‌లోని డీజీపీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు.

వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసిన ముస్లింలు

గంభీరావుపేట, ఫిబ్రవరి 22: మండల ముస్లిం నాయకులు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనిను హైదరాబాద్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అజ్మతుల్లా హుస్సేనీకి వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ముస్లిం నాయకులు యాసీన్, హుస్సేన్, నజీర్, నజీముద్దీన్, హాస్మిన్, మక్బూల్, తదితరులు ఉన్నారు.

'డబుల్' లబ్ధిదారులను ఇబ్బంది పెడితే సహించం

- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యే రసమయి, నేతలు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 22: డబుల్ బెడ్రూం లబ్ధిదారులను ఇబ్బందిపెడితే సహించబోమని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దలింగాపూర్ గ్రామంలో 40మంది లబ్ధిదారులను గత ప్రభుత్వం ఎంపిక చేసి ఇండ్లు ఇచ్చిందన్నారు. అయితే కొందరు కరెంట్, తాగు నీటి వసతి లేకుండా చేసి వారిని ఇబ్బంది పెడుతున్నారని, ఇది సరికాదన్నారు. వారికి వెంటనే అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నిరు పేదలకు అన్యాయం చేస్తే సహించబోమన్నారు. రాజకీయ నాయకులు వస్తూ.. పోతుంటారని లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణపై ఉందన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి నిరు పేదలకు న్యాయం చేయాలని సూచించారు.

సాగునీరు ఇంకెప్పుడిస్తరు? రసమయి

అనంతగిరిలోని అన్నపూర్ణ ప్రాజెక్టును మూడు రోజుల్లో కాళేశ్వరం జలాలతో నింపుతామని చెప్పి 30 రోజులైనా చుక్క నీరు ఇవ్వకపోవడంతో రైతులు ఆగమైపోతున్నారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. రైతుల పంట పొలాలు ఎండిపోతున్నా.. ఎమ్మెల్యే కవ్వంపల్లి పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మండలంలోని బిక్కవాగును ఎండిపోనివ్వకుండా నీటి విడుదల చేసి రైతుల పంటలకు సాగు నీరందేలా కృషి చేసిందన్నారు. రైతులకు అండగా ఉంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు రైతుల పంటలు ఎండిపోవడానికి కారణమవుతుందన్నారు. మధ్య మానేరు ప్రాజెక్టు నుంచి అన్నపూర్ణ ప్రాజెక్టులోకి జలాలను తరలించి, బిక్క వాగు ద్వారా నీటిని విడుదల చేయాలని సూచించారు. లేదంటే ఊరుకోబోమని, రైతులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్య, పరుశరాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, గొడుగు తిరుపతి ఉన్నారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- జిల్లా దవాఖాన సందర్శన

జిల్లా దవాఖానను సందర్శిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 22: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలని కలెక్టర్ అనురాగ్‌జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను అదనపు కలెక్టర్ గౌతమి పూజారితో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రతిరోజూ దవాఖానకు వచ్చే సాధారణ రోగులు, గర్భిణుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్‌నర్సు సేవను వినియోగించుకుని మెటర్నిటీ వార్డులో సేవలు మెరుగుపర్చాలని సూచించారు. అవుట్ పేషెంట్, రిసెప్షన్ కౌంటర్‌ను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. అనంతరం మందులు నిల్వ చేసే గదులను పరిశీలించారు. టిఫా స్కానింగ్ సేవలను మెరుగుపర్చాలని, రేడియాలజిస్టు నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. దవాఖానలోని అన్ని వార్డులను సందర్శించారు. రోగులతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్, మున్సిపల్ ఈఈ ప్రసాద్, సిబ్బంది, తదితరులు ఉన్నారు

డిమాండ్ ఉన్న వస్తువులను తయారు చేద్దాం

శిక్షణలో భాగంగా తయారు చేసిన వస్తువులతో శాలివాహనులు

వేములవాడ, ఫిబ్రవరి 22: మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వస్తువులను తయారు చేయాలని శాలివాహన కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేశం సూచించారు. జిల్లా శాలివాహన సంఘం ఆధ్వర్యంలో కుమ్మరులకు ఖాదీ గ్రామీణ సౌజన్యంతో తాండూరు చెందిన శంకరప్ప శిక్షకుడు పది రోజులపాటు 20మందికి శిక్షణ అందించారు. గురువారం శిక్షణ ముగింపు సందర్భంగా వెంకటేశం మాట్లాడారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వస్తువులను తయారు చేసుకొని విక్రయించే విధానంపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి మట్టి పాత్రలు తయారు చేసేందుకు యంత్రాలను కూడా అందజేస్తామని చెప్పారు. ఇక్కడ సంఘం పట్టణాధ్యక్షుడు అన్నారపు అంజయ్య, నాయకులు దశరథం, రాములు, మల్లేశం ఉన్నారు.

నేత్రపర్వంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

చందుర్తి, ఫిబ్రవరి 22: మూడపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య మహోత్సవాన్ని జరిపించి, మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కాగా, స్వామివారిని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఇక్కడ ఆలయ శాశ్వత చైర్మన్ జేపీ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు అనిల్ రావు, మల్యాల లక్ష్మీనారాయణ, అంజిబాబు, వట్టిమల్ల రవి, నీరటి శ్రీనివాస్, నక్క లక్ష్మణ్, సంటి ఏసుదాస్, బాణాల రవీందర్‌రెడ్డి, పుల్కం మోహన్, తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

- 15మంది సెలెక్ట్

గంభీరావుపేట, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ సముదాయం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిరుద్యోగులకు జాబ్‌మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బీజెడ్ ఫీన్వర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 40మంది హాజరు కాగా, 15మంది అర్హత సాధించారు. ఇక్కడ అధ్యాపకులు, కంపనీ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

భయంవీడి పరీక్షలు రాయాలి

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 22: విద్యార్థులు భయంవీడి పరీక్షలు రాయాలని ప్రముఖ సైక్రియాటిస్ట్ ప్రవీణ్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలోని జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం బూరసదానందం, భారతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పదో తరగతి పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భయంతో పరీక్షలు రాయవద్దని, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇక్కడ ఉపాధ్యాయులు, భారతి ఫౌండేష